# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 43, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 11- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఖర్గే, రాహుల్ గాంధీలతో ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

### మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ

ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు



ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.




## ఏపీ పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం

ఏపీ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్

2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం

విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు

అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, మిగతా..2లో



## సీఎం రేవంత్ మరో కీలక నిర్ణయం..

- హైడ్రాకు మరిన్ని బాధ్యతలు
- హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం సర్కారు ఏర్పాటు
- వర్షాకాలంలో నగరంలో వరద ముంపు సమస్యల్ని పరిష్కరించాలి

2లో



## మరోసారి.. కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి భేటీ అయ్యారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన ఆయన.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించినట్లు తెలిసింది. వీరి భేటీ సుమారు 3గంటల పాటు సాగింది. అయితే, ఇవాళ మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ అయ్యారు.

## ఓటర్ల జాబితా డేటా అందజేసే కచ్చితమైన తేదీని వెల్లడించండి

మహారాష్ట్ర, హరియాణా విషయమై ఈసీని కోరిన రాహుల్ గాంధీ



పారదర్శకత ఈసీ రాజ్యాంగ బాధ్యత: ఖర్గే

ప్రతి ఏడాదీ ఓటర్ల జాబితాను సవరించే కసరత్తు జరుగుతుంది

మహారాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం 'ఎక్స్'లో పోస్టు చేసింది

## కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఓపెన్ కోర్ట్ కాకుండా ఇన్ కెమెరా విచారణ చేసే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ ఇన్ కెమెరా విచారణ? చేపట్టనుంది. దీంతో బహిరంగ విచారణకు కేసీఆర్ హాజరు కాకుండా ఇన్ కెమెరా ముందే కమిషన్ విచారణలో కేసీఆర్ పాల్గొననున్నారు. కమిషన్ అడిగే ప్రశ్నలకు ఇన్ కెమెరా సమాధానం చెప్పనున్నారు. ఇప్పటి వరకు కమిషన్ ముందు పాల్గొన్న వారిని ఓపెన్ కోర్టులోనే కమిషన్ విచారించింది. కేసీఆర్‌ను మాత్రం మాజీ సీఎం హోదాలో ఇన్ కెమెరా విచారణకు హాజరయ్యే అవకాశం కల్పించింది. రేపు కమిషన్ ముందు 115 సాక్షిగా కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కానున్నారు.

## ఆర్టీసీ బస్‌పాస్ చార్జీల పెంపు ఎమ్మెల్సీ కవిత అరెస్ట్..!

ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర నిరసన

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ బస్‌భవన్ ముట్టడి

కవితను అరెస్ట్ చేసి చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని ప్రభుత్వ తీరుపై కవిత విమర్శ

ధరల పెంపుతో ఒక్కొక్కరిపై నెలకు రూ.300 పైగా భారం పడుతుందని ఆవేదన



హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్ వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే మిగతా..2లో

## 11 ఏళ్ల ప్రస్థానంలో సమ్మిళిత, సర్వతోముఖాభివృద్ధి

ప్రజలే కేంద్రంగా పాలన



ప్రపంచంపైనా బలమైన ముద్ర వేశాం: మోదీ

జవాబుల్ని దాటవేస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

2లో

## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

గ్రాజ్ నగరంలోని ఓ పాఠశాలలో కాల్పుల ఘటన

కనీసం 10 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు



నిందితుడైన విద్యార్థి స్కూల్ టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య

మృతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నట్లు ఓఆర్ఎఫ్ కథనం

2లో




## గద్దర్ అవార్డుల మొమెంటో రిలీజ్...

- గద్దర్ ను గుర్తు చేసేలా సినీ అవార్డుల జ్ఞాపిక
- జ్ఞాపికను విడుదల చేసిన తెలంగాణ సర్కార్
- ఈ నెల 14న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం
- హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో



## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

- గంజాయి బ్యాచ్‌కి అడ్డుకట్ట వేయాలి: సీఎం చంద్రబాబు
- ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం
- వంద శాతం మార్పు కనిపించాలి

2లో

## 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

- అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ
- సొంత చెల్లికే జగన్ ప్రభుత్వంలో గౌరవం లేదంటూ వ్యాఖ్య



అమరావతి: వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ మిగతా..2లో

## యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!

- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం
- 5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు
- ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష, అధికారులకు దిశానిర్దేశం
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. మేర యోగా ప్రదర్శన
- పౌరుల సౌకర్యార్థం భారీగా రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి
- రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపు



అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.



పకడ్బందీ ఏర్పాట్లు... మిగతా..2లో

# ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

ఆస్ట్రియా: ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సే పాఠశాలలో ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో పలువురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పాఠశాల భవనం లోపలి నుంచి తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందింది. ఆస్ట్రియా ప్రభుత్వ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్ కథనం ప్రకారం, ఈ కాల్పుల్లో కనీసం 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్యను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. మరణించిన వారిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. కాల్పులు జరిపిన విద్యార్థి కూడా మరణించిన వారిలో ఉన్నాడని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే ఖర్ వెల్లడించారు. "డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సేలోని ఫెడరల్ అప్పర్ సెకండరీ పాఠశాలలో ఈ కాల్పులు జరిగాయని" ఆస్ట్రియా పోలీసులు సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, పాఠశాలను పూర్తిగా ఖాళీ చేయించి, విద్యార్థులు, సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పోలీసులు ఎక్స్ ద్వారా తెలిపారు. గాయపడిన విద్యార్థులకు పాఠశాలకు సమీపంలోని హెల్మట్ లిస్ట్ హాల్ అనే ఈవెంట్స్ వేదిక వద్ద వైద్య సహాయం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గ్రాజ్ నగరం ఆస్ట్రియాలో ఆగ్నేయ ప్రాంతంలో ఉంది. ఇక్కడ సుమారు 3 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు.

# 11 ఏళ్ల ప్రస్థానంలో సమ్మిళిత, సర్వతోముఖాభివృద్ధి

దిల్లీ: తన నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనలో దేశం అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడంతోపాటు వాతావరణ మార్పులు, డిజిటల్ నవకల్పనలు వంటి అంశాల్లో ప్రపంచ వేదికపైనా బలమైన ముద్ర వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్' (అందరితో కలిసి.. అందరి అభివృద్ధికి.. అందరి విశ్వాసంతో.. అందరి కృషితో) అనేదే తమ పాలనను నిర్దేశించే మూలసూత్రమని చెప్పారు. తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడో విడత పాలనలో తొలి ఏడాది పూర్తిచేసుకోవడం, మొత్తంగా ప్రధానిగా పగ్గాలు చేపట్టి సోమవారానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయాలను '11 ఏళ్ల సేవ' పేరుతో 'ఎక్స్' ద్వారా ఆయన పంచుకున్నారు. సమూల మార్పుల్ని అత్యంత వేగంగా, భారీ పరిమాణంలో తమ సర్కారు చేసి చూపించిందని తెలిపారు. 81 కోట్ల మందికి ఉచిత ఆహారధాన్యాలు, 15 కోట్ల మందికి కొళాయి కనెక్షన్లు, పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించడం, దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం వంటివి ఆయన ప్రస్తావించారు. మంత్రిమండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలవారే ఉన్నట్లు తెలిపారు. వీరికి ఈ స్థాయిలో పదవులు కేటాయించడం ఇదే తొలిసారి అని చెప్పారు.

అన్ని రంగాలకు పెద్ద దెబ్బ: కాంగ్రెస్

మోదీ 11 ఏళ్ల పాలన దేశ ప్రజాస్వామ్యానికి, ఆర్థిక రంగానికి, సామాజిక కూర్పునకు పెద్దదెబ్బ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాజ్యాంగంలోని ప్రతి పేజీకి ప్రభుత్వం నియంతృత్వాన్ని అద్దిందని తూర్పారబట్టారు. రాజ్యాంగ వ్యవస్థల్ని భాజపా-ఆరెస్సెస్ బలహీనపరిచాయని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న పథకాలన్నీ విఫలమయ్యాయన్నారు. వర్తమానం గురించి ప్రభుత్వం మాట్లాడటం మానేసి 2047పై కలల్లో విహరిస్తోందని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ ఎద్దేవాచేశారు. 11 ఏళ్లలో మార్పు గానీ, జవాబుదారీతనం గానీ లేవని, కేవలం ప్రచారమే జరుగుతోందని విమర్శించారు.

## ఓటర్ల జాబితా డేటా అందజేసే
# కచ్చితమైన తేదీని వెల్లడించండి

దిల్లీ: మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా (డేటా) సమాచారాన్ని అందించాలని ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయించడం ప్రశంసనీయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదో శుభప్రదమైన తొలి అడుగుగా ఆయన అభివర్ణించారు. అయితే, ఆ సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందజేసే కచ్చితమైన తేదీని వెల్లడించాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన పోస్ట్‌లో ఈసీని కోరారు. ఈ ఏడాది తొలినాళ్లలో దిల్లీ హైకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు...మహారాష్ట్ర, హరియాణాలలో 2009 నుంచి 2024 వరకు నిర్వహించిన ఎన్నికల ఓటర్ల జాబితాను అందజేయటానికి ఈసీ నిర్ణయం తీసుకుందంటూ మీడియాలో వచ్చిన వార్తాకథనం స్క్రీన్‌షాట్‌ను తన వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ జత చేశారు. అయితే, మీడియా కథనంలోని అంశంపై ఈసీ నుంచి అధికారిక ప్రకటన ఏమీ రాలేదు. మరోవైపు... ప్రతి ఏడాదీ ఓటర్ల జాబితాను సవరించే కసరత్తు జరుగుతుందని మహారాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం 'ఎక్స్'లో పోస్టు చేసింది. సవరించిన ఎన్నికల జాబితాలను కాంగ్రెస్ పార్టీ సహా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకూ ఉచితంగా ఇస్తుంటామని తెలిపింది. తొలుత ముసాయిదా జాబితాను, ఆ తర్వాత ఖరారు చేసిన తుది జాబితాను అందజేస్తుంటామని పేర్కొంది. ఇదే విధమైన కసరత్తు 2009, 2014, 2019, 2024లోనూ జరిగిందని వెల్లడించింది. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు-2024కు వినియోగించిన సమగ్ర ఓటర్ల జాబితాలు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయని, ఉచితంగానే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. అంతకుముంద%రి%్న జరిగిన ఎన్నికల తుది ఓటర్ల జాబితాలను కూడా జిల్లా ఎన్నికల అధికారి నుంచి నిర్ణీత మొత్తంలో రుసుములు చెల్లించి పొందవచ్చని ఆ పోస్టులో పేర్కొంది.

పారదర్శకత ఈసీ రాజ్యాంగ బాధ్యత: ఖర్గే

మహారాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం స్పందనపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. విపక్ష నేత లేవనెత్తిన ప్రశ్నలు అన్నింటికీ ఈసీ సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. పారదర్శకత అనుకూలాంశం కాదని అది ఈసీ రాజ్యాంగ బాధ్యత అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గుర్తు చేశారు.

# సీఎం రేవంత్ మరో కీలక నిర్ణయం..



హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా చేతికి తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతల్ని అప్పగించింది. వర్షాకాలంలో నగరంలో వరద ముంపు సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. వర్షాకాలంలో వరద ముంపు సమస్యలు ఇపుడు హైడ్రా చూస్తుంది.మన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ జీహెచ్ఎంసీ నుండి హైడ్రాకు మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్స్ ఒక గొడుగు కిందకు రావడం వల్ల పని ఈజీ అవుతుంది. వర్షాకాలంలో మాత్రమే హైడ్రా బాధ్యత. వర్షాకాలంలో చేయాల్సినవి హైడ్రా చేస్తుంది. వర్షాకాలం ముందు చేయాల్సినవి జీహెచ్ఎంసీ చేస్తుంది. నాలాల రక్షణ, నాలాల్లో పూడిక తీత లేకుండా చూస్తాం. మొత్తం నగరాన్ని మార్చేస్తాం అని చెప్పను కానీ బెటర్ చేస్తాం. ఇప్పటికే విరిగిపోయి చెట్లను గుర్తిస్తున్నాం. ప్రమాదకర మ్యాన్ హోల్స్‌ను గుర్తిస్తున్నాం. నాలాల్లో వరద నీరు సాఫీగా వెళ్లేలా చేస్తాం. మా దగ్గర 30 టీమ్స్,జీహెచ్ఎంసీ వద్ద దగ్గర 150 టీమ్స్, ట్రాఫిక్ 20 టీమ్స్ ఉన్నాయి. అన్ని టీములు పని చేస్తున్నాయా లేదా చెక్ చేస్తాం. వరద నీరు సరిగా వెళ్లేలా టీమ్స్ పని చేస్తున్నాయా లేదా అని చూస్తాం.ఎంత వర్షం పడుతుందో దాని మీద పరిస్థితి ఆధారపడి ఉంటుంది' అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..



అమరావతి: గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వంద శాతం మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి.. ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో.. గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. సీఎం నిర్వహించిన సమీక్షలో సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్పందించిన జాతీయ మహిళా కమిషన్

అనంతపురం జిల్లాలో యువతి హత్యపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా తీసుకున్న కమిషన్.. హత్య ఘటనపై ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక పంపాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది.

# యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!

మొదటి పేజి తరువాయి




పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరీంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్‌పాస్ చార్జీల పెంపు
# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్..!

మొదటి పేజి తరువాయి



బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కవితను చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు 300 రూపాయలకు పైగా అదనపు భారం పడే అవకాశం ఉంది" అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడిపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌకర్యార్థం అనేక మార్గాలలో తగినన్ని బస్సులు నడపడం లేదని తమ దృష్టికి ఫిర్యాదులు వస్తున్నాయని కవిత తెలిపారు.

## ఏపీ పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..
# సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం



సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

## 'సంకరజాతి' అంటూ
# సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి



ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

# గద్దర్ అవార్డుల మొమెంటో రిలీజ్...

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను ప్రకటించింది. ఈసారి "గద్దర్ అవార్డులు" పేరుతో అవార్డులను ప్రదానం చేయనున్నారు. రీసెంట్ గానే 2024కు సంబంధించి అవార్డులను అనౌన్స్ చేశారు. అలానే 2014 నుంచి 2023 మధ్య వచ్చిన సినిమాలకు ఉత్తమ చిత్రం విభాగంలో అవార్డులు ప్రకటించారు. ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం విడుదల చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి.. పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా ఉంది. ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. కాగా గద్దర్ గుర్తుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా ఈ చిహ్నాన్ని రూపొందించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గతంలో నంది అవార్డుల కంటే ఈసారి ప్రైజ్ మనీని భారీగా పెంచింది తెలంగాణ సర్కార్. అవార్డుల్లో భాగంగా మొత్తం 73 పురస్కారాలను తెలంగాణ ప్రభుత్వం అందించనుండగా.. ఇందుకోసం ప్రభుత్వం రూ. 4.5 కోట్లు ఖర్చు చేయనుందని సమాచారం. ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారంతోపాటు రూ. 10 లక్షల ప్రైజ్ మనీ లభించనుంది. అలాగే వ్యక్తిగత అవార్డుల్లోనూ ఒక్కో పురస్కారానికి రూ. 3 నుంచి రూ. 5 లక్షల వరకు చొప్పున నగదు అందనుంది. అలాగే ప్రత్యేక పురస్కారాల్లో ఒక్కో స్మారక అవార్డుకు రూ. 10 లక్షల ప్రోత్సాహక నగదు లభించనుంది. ఈ వేడుకకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ఇక 2024 విజేతల వివరాలను పరిశీలిస్తే..

2024 గద్దర్ ఫిల్మ్ అవార్డుల విజేతలు..

2024 బెస్ట్ ఫిల్మ్స్ ఇవే..

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898ఏడీ, రెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్, మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్, ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథ కాదు, హిస్టరీ - హెరిటేజ్ చిత్రం: రజాకార్, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం: ఆయ్, ఉత్తమ పరిచయ దర్శకుడు: యదు వంశీ (కమిటీ కుర్రోళ్ళు), ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2), ఉత్తమ నటి: నివేదా థామస్ (35 చిన్న కథ కాదు), ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి: శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్), ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ (రజాకార్), ఉత్తమ హాస్యనటుడు: సత్య, వెన్నెల కిశోర్ (మత్తువదలరా 2),

స్పెషల్ జ్యూరీ అవార్డులు..

నటుడు: దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), నటి: అనన్య నాగళ్ల (పొట్టేల్), దర్శకులు: సుజీత్, సందీప్ (క), నిర్మాతలు: ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లెపల్లి (రాజు యాదవ్), స్పెషల్ జ్యూరీ స్పెషల్ మెన్షన్: ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా 2), తెలుగు సినిమాలపై ఉత్తమ పుస్తకం: 'మన సినిమా ఫస్ట్ రీల్' (రెంటాల జయదేవ్).

# ఏపీలో రేషన్ దారులకు మరో ఊరట..! మంత్రి కీలక ఆదేశాలు..!

అమరావతి: ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థను గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కూటమి సర్కార్ లబ్దిదారులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా రేషన్ పంపిణీకి వినియోగిస్తున్న వాహనాల్ని సైతం పక్కనబెట్టి షాపుల ద్వారానే రేషన్ పంపిణీ చేస్తున్నా ఇంకా సర్వర్ సమస్యలు, ఇతరత్రా కారణాలతో లబ్దిదారులకు అందకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న ప్రభుత్వం డీలర్లకు కీలక ఆదేశాలు ఇచ్చింది. తాజాగా ఏలూరులో రేషన్ షాపుల్ని పరిశీలించిన పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ ఆదేశం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ పంపిణీలో లబ్దిదారుల నిర్ధారణ కోసం బయోమెట్రిక్ పరికరాల్ని వాడుతున్నారు. ఇవి కనెక్ట్ అయి ఉన్న సర్వర్లు పనిచేయడం లేదనే కారణంతో పలు చోట్ల రేషన్ సరుకుల్ని లబ్దిదారులకు ఇచ్చేందుకు డీలర్లు నిరాకరిస్తున్నారు. సర్వర్ పనిచేయడం లేదని చెప్పి వెనక్కి పంపేస్తున్నారు. దీంతో లబ్దిదారులు పలుమార్లు రేషన్ షాపులకు తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. దీన్ని గమనించిన మంత్రి నాదెండ్ల మనోహర్ వాటితో సంబంధం లేకుండా రేషన్ ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రేషన్ పంపిణీలో సర్వర్ సమస్యలు ఎదురైనా.. పంపిణీని మాత్రం ఆపొద్దని ఆయన డీలర్లకు ఆదేశాలు ఇచ్చారు. దీనికి ప్రత్యామ్నాయంగా లబ్దిదారుడి ఫొటో తీసుకుని, సంతకం చేయించుకుని రేషన్ ఇచ్చి పంపాలని ఆదేశించారు. అంతే కానీ రేషన్ ఆపేందుకు మాత్రం వీల్లేదన్నారు. దీంతో ఇకపై సర్వర్ సమస్యలతో సంబంధం లేకుండా రేషన్ పంపిణీ చేసేందుకు మార్గం సుగమం కానుంది. ఇప్పటికే డీలర్లు తమ పరిధిలోని రేషన్ లబ్దిదారుల డేటాను నిర్వహిస్తున్నారు. వారి వివరాలతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా రేషన్ పంపిణీని మరింత సులభతరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ అత్యున్నత
# భద్రతా మండలి తీవ్ర హెచ్చరిక



రాన్: రాన్‌పై సైనిక దాడికి పాల్పడితే ఇజ్రాయెల్‌లోని 'రహస్య అణు కేంద్రాలను' తక్షణమే లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సాయుధ దళాలు హెచ్చరించాయి. ఈ మేరకు ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి తాజాగా ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన 'సున్నితమైన నిఘా సమాచారం' తమకు లభించిందని ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో ఈ తాజా హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. నిఘా వర్గాల ద్వారా సేకరించిన సమాచారంతో ఇజ్రాయెల్‌లోని కీలక లక్ష్యాలను గుర్తించామని ఎస్ఎన్ఎస్‌సీ తెలిపింది. ఇరాన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఏదైనా సైనిక చర్యకు దిగితే, ఈ లక్ష్యాలపై ప్రతీకార దాడులు చేయడానికి తమ సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంది. "శత్రు దేశాల నుంచి వస్తున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడానికి, అలాగే ఇరాన్ నిరోధక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి చేపట్టిన విస్తృత వ్యూహాత్మక చర్యలలో ఇది ఒక భాగం" అని ఆ మండలి వివరించింది.ఇరాన్ అణు మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడి చేస్తే, ఇజ్రాయెల్ నిఘా సమాచారం ఆధారంగా అక్కడి 'రహస్య అణు స్థావరాలను' వేగంగా లక్ష్యంగా చేసుకోవడానికి వీలు కలుగుతుందని ఎస్ఎన్ఎస్‌సీ స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఇరాన్ ఆర్థిక లేదా సైనిక ఆస్తులపై జరిగే దాడులకు కూడా తగిన రీతిలో ప్రతిస్పందించడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఆ మండలి పేర్కొంది.ఇజ్రాయెల్ అణ్వాయుధాలను కలిగి ఉందని చాలా మంది నమ్ముతున్నప్పటికీ, ఆ దేశం ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించడం గానీ, తిరస్కరించడం గానీ చేయలేదు. చాలాకాలంగా వ్యూహాత్మక సందిగ్ధత విధానాన్ని ఇజ్రాయెల్ అనుసరిస్తోంది. జిన్హువా వార్తా సంస్థ ఈ వివరాలను అందించింది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో



బుక్కరాయ సముద్రం ( జనం రిపోర్టర్ ) : మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పనులను ఏపీవో సుజాత మంగళవారం ఉదయం పరిశీలించారు. కొండాపురం ఏడావులపర్తి గ్రామాల్లో కూలీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతివారం ప్రతి ఒక్కరికి 250 నుంచి 280 రూపాయలు కూలి పడుతోందని కూలీలు ఏపిఓ కి తెలిపారు ఉపాధి హామీ పనులు తమకు సంతృప్తినిస్తున్నాయని కూలీలు పేర్కొన్నారు. కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి కూలి బాగా పడుతుందని ఏపీవో కూలీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన తెలుగు దేశం నాయకులు



గాజువాక ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు అపల్లా సింహాచలం కుటుంబ సభ్యులను పరామర్శించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ఐటీ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్, ఈరోజు ఉదయం గాజువాకలో పల్లా శ్రీనివాసరావు, స్వగృహమునకు విచ్చేసి సింహాచలం గారి చిత్రపటానికి పువ్వులు సమర్పించి ఘనమైన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పార్లమెంట్ సభ్యులు భరత్, శాసనసభ్యులు వెలగంపూడి రామకృష్ణబాబు ,బండారు సత్యనారాయణమూర్తి, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, దువ్వారపు రామారావు, జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, పిఠాపురం మాజీ శాసనసభ్యులు వర్మ పివిజి కుమార్ కోరాడ రాజబాబు, గిడ్డి ఈశ్వరి దన్ను దొర, తదితరులు పాల్గొని సింహాచలం చిత్రపటానికి నివాళు లర్పించారు.

## బాలయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ గుణంతో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నీ పేదల కు చేరువ చేసిన గొప్ప మనస్సున మనిషి అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముని వారసత్వాన్ని కొనసాగిస్తూ నేటి వెండితెర రారాజుగా, తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో సభ్యుడు గా , హిందూపురం నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. అనేక సేవ కార్యక్రమంలలో పాల్గొంటూ తెలుగు ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్న పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోనికొడంగల్ మండలం రావులపల్లి గ్రామం లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారుఅర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు..!!కొడంగల్ నియోజకవర్గపట్టణపరిది లోనిభూ భారతి రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనవికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ హాజరయ్యి రైతుల సమస్యలు పరిష్కరించి వచ్చిన ఫిర్యాదు మేరకుఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ విజయ కుమార్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న




హసన్ పర్తి ( జనం రిపోర్టర్ ) : వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులువి వీఎన్ డైమండ్ కేసీజీఫ్ యిరుకుల్ల. రామకృష్ణ జన్మదిన వేడుకలు, వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో క్లబ్ అధ్యక్షుడు సంద్రు. నాగేందర్ అధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ అధ్యక్షుని జన్మ దిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వివిధ సందర్భాల్లో




ఆర్భాటాలకు చేసే ఖర్చులను అన్నదానాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిదర.పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల.మాధవశంకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ అప్పని. శంకర్, మాజీ అధ్యక్షులు వెలగందుల. భీష్మనాధం,మంచెన. శ్యామ్ సుందర్ వందమంది వృద్ధులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్టీసీ బస్ పాస్ చార్జీల పెంపు....

- ఇకపై జనరల్ నెలవారి విద్యార్థి పాస్ 600 రూపాయలు
- హైదరాబాద్ మెట్రో ఎక్స్ప్రెస్ లలో విద్యార్థి పాసులకు అనుమతి
- టోల్ ప్లాజా యూజర్ చార్జీ ఒక్కొక్కరికి పది రూపాయలు వసూలు టి జి ఎస్ ఆర్ టి సి ప్రకటన....




సిటీ ఇంచార్జ్, (అనిల్ కుమార్) జూన్ 10 :- ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను సోమవారం నుంచి పెంచినట్టు ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల బస్సు పాస్ చార్జీలను గత మూడేళ్లుగా పెంచలేదని పెరిగిన ఖర్చుల కారణంగా ఇప్పుడు అన్ని రకాల పాసుల చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ సబ ర్బన్ ప్రాంతాల్లో సిటీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది.దీన్ని తగ్గించడానికి ఇకపై ఆర్డినరీలో తో పాటు హైదరాబాద్ నగరంలో నడిచే మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులలోను పాస్ ఉన్న విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. దశాబ్దాలుగా ప్రయాణికులు విద్యార్థులు ఆర్టీసీని ఎంతగానో ఆదరిస్తున్నారని చార్జీల పెంపును కూడా స్వాగతించాలని ఆర్టీసీ కోరింది అదే సమయంలో టోల్ ప్లాజా యూసర్ ఛార్జింగ్ ఒక్కో ప్రయాణికుడి నుండి పది రూపాయల చొప్పున వసూలు చేస్తామంది టోల్ ప్లాజా రూట్లో వెళితేనే యూజర్ చార్జి ఉంటుందని ఆ మార్గాలలో వెళ్ళని బస్సులకు ఇది వర్తించదని స్పష్టం చేసింది. పెంచిన బస్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు, పేదలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో పెద్ద ఎత్తున బస్సు పాస్ చార్జీలు పెంచడం ప్రభుత్వానికి ఆర్టీసీకి తగదని ఆయన నిరసన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం అంటూనే మరొక పక్క చార్జీలు పెంచిందని ఆయన విమర్శించారు.%ళ4:36 జూ౨, 10/06/2025ర% ం91 99633 70469: డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు బుక్కరాయసముద్రం జనం రిపోర్టర్ అనంతపురం జిల్లా డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు నియమితులయ్యారు. కడప జిల్లా బద్వేలు డీ.ఎల్.డీ. ఓగా పని చేస్తున్న ఆయన్నుబుక్కరాయసముద్రం క్లస్టర్ ఏపీడీగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓగా పని చేసిన బోయ శ్రీనివాసులు సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించి ఇప్పుడు కడప జిల్లా బద్వేలు నుంచి బుక్కరాయసముద్రం క్లస్టర్ కు ప్రభుత్వం బదిలీ చేసింది.

## ముగిసిన కిషోర్ వికాస్ సమ్మర్ క్యాంప్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ నందు మంగళవారం కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ముగింపు కార్యక్రమం ను అన్ని గ్రామాలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం"సెషన్-12 బాల్య వివాహాల నిర్మూలన": బాల్య వివాహాల సాంఘిక సమస్యపై కేంద్రీకృతమై ఉంది15-18 సంవత్సరాల వయస్సు గల బాలికలు ఈ సమస్యకు గురవుతున్నారుకుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు జరగడం, విద్య రాకపోవడం వంటివి ప్రధాన కారణాలు చట్టం ప్రకారంబాలికల కనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలుఇది భారతదేశంలో చట్టబద్ధంగా నిర్ణయించబడిన వయస్సుఈ వయస్సు కంటే ముందు వివాహం జరగడం చట్టవిరుద్ధంఅలాంటి వివాహాలు చేసిన వారికి శిక్షలు కూడా ఉన్నాయి బాల్య వివాహాల అనర్థాలు బాల్యం నశిస్తుందిశారీరక/మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది విద్య మరియు జీవిత లక్ష్యాలు మధ్యలోనే ఆగిపోతాయి గర్భధారణకు తగిన వయస్సు కాకముందే పిల్లలు కలగడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు ఆత్మహత్యలు, హింస, సామాజిక ఒత్తిళ్లు మొదలవుతాయి నివారణ చర్యలుబాలికల విద్యను ప్రోత్సహించాలి సమాజాన్ని అవగాహన కలిగించాలిప్రభుత్వ యోజనల గురించి తెలియజేయాలి బాల్య వివాహం జరిగే అవకాశం ఉన్న చోట్ల నిఘా పెట్టాలి.పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇది ఒక సామాజిక సమస్యగా భావించి, కుటుంబం, సమాజం, పాఠశాల, ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేస్తే తప్పకుండా నివారించవచ్చు అని కిషోరి బాలికలు కు మరియు తల్లి తండ్రులకు తెలియజేయటం జరిగింది.ర్యాలీ నిర్వహించి , ప్రతిజ్ఞ చేయించారు రేపల్లె మున్సిపాలిటీ లోని 24వ వార్డ్ నందు పాల్గొనటం జరిగింది.పాల్గొన్నవారుఎం సుచిత్ర సీడీపీఓశివజ్యోతి, సూపర్ వైసర్ హిమబిందు మహిళసంరక్ష కార్యదర్శి.అంగన్వాడీ కార్యకర్తలుఆషా కార్యకర్తల అంగన్వాడీ సహాయకులుకిషోరి బాలికలు, తల్లుల్లుపాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా మహిళల పైన జరుగుతున్నటువంటి అఘాయిత్యాలకు నిరసనగా



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసనగా వైఎస్ఆర్సిపి జడ్పిటిసి గుజ్జ విజయ ఎంపీపీ పాయం రంగమ్మ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైపోయింది భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రతిష్టాత్మకంగా భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తే దాని తుంగలో తొక్కి సొంత ప్రయోజనాల కోసం రెడ్ బుక్ అనే రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకొని దళితులపై దాడులు చేస్తున్నారు రాష్ట్ర ప్రజాస్వామ్యంలో ప్రజా పాలన నడుస్తుందా లేక రాక్షస పాల నడుస్తుందా అనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది ఈ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినట్టు వంటి నుండి నేటికీ 285... అఘాయిత్యాలు హత్యలు దాడులు జరుగుతా ఉంటే కనీసం ఈ ప్రభుత్వానికి ఏమాత్రం కూడా సిద్ధ శుద్ధి లేదు ఒక పెద్దమనిషి అంటాడు మహిళలపై కన్నెత్తి చూడాలంటే తల తీసేసేలా చట్టాలు తెస్తానని చెప్పి కనీసం ఉన్నటువంటి చట్టాలను కూడా చుట్టాలుగా చేసుకుని సినిమా షూటింగ్ లు చేసుకుంటున్నాడు గత ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో పెట్టి ఊగిపోయి మాట్లాడినటువంటి వ్యక్తి ఈరోజు ఎందుకు మాట్లాడటం లేదు ఎందుకు ఊగడం లేదు అనంతపురం జిల్లా ఏడుగురాళ్లపల్లి గ్రామంలో 9వ తరగతి చదువుతున్న బాలికపై 14 మంది దుండగులు ఆరు నెలల పాటు అత్యాచారం చేస్తే కనీసం వాళ్లని అరెస్ట్ చేయడం గానీ కేసులు పెట్టడం గాని జరగలేదు ఎందుకంటే వాళ్లు పసుపు జెండా పట్టుకున్న టిడిపి కార్యకర్తలు కాబట్టి అనంతపురంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నటువంటి బాలికపై పెట్రోల్ పోసి చంపితే పట్టించుకునే పరిస్థితి లేదు అయ్యా చంద్రబాబు అయ్యా పవన్ కళ్యాణ్ మీకు పాలన చేతకాకపోతే రాజీనామాలు చేసి ఇంట్లో కూర్చుండి అంతే తప్ప మహిళల ప్రాణాలపై చెలగాటం వద్దని హెచ్చరిస్తూ ఈ సభ ముఖంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆలూరు కోటయ్య బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆవులు మరియదాసు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జ బాబు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ అరవ దివాకర్ సున్నం అభిరామ్ (సర్పంచ్) కారం పార్వతి (సర్పంచ్) యూత్ ప్రెసిడెంట్ సొందే పాపారావు యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ కమడకం పూర్ణయ్య దీకొండ గంగాధర్ కొక్కిరేణి వీర్రాజు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం ఉదయం ఎంపీడీవో చెన్నమ్మ ఎస్సై సురేష్ ప్రారంభించారు. ఇంతకుముందు అద్య భవనంలో కొనసాగిన ఎంపీడీవో కార్యాలయం ఉర్దూ మీడియం లోని పాఠశాల గదిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఇప్పటినుండి విధులు నిర్వహిస్తామని ఎంపీడీవో చెన్నమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింలు,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పులు మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టడాలను పరిశీలించిన వికారాబాద్ హౌసింగ్ డీ ఈ సయ్యద్ సాజిద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో ని పులుమామిడి గ్రామంలోమంగళవారం ఇందిరమ్మ ఇండ్లను 45 మందికి మంజూరైన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్నట్లయితే ఆ స్థలాన్ని హౌసింగ్ అధికారులు పరిశీలించి కొలతలు నిర్వహిస్తారు. ఉన్న ఇంటి స్థలాన్ని అందులో 600 గజాల స్థలంలో ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. ఇంటి స్థలానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు 4 విడుదలగా ఇస్తుందని ఆయన అన్నారు. ఫస్ట్ పెడతా బిస్మెంట్... 1,.. రెండవ విడత లెంటల్ లెవెల్ 1, లక్ష.. మూడవ విడత స్లాబ్ కు 2 లక్షలు.. గోడలు ప్లాస్టింగ్ బాత్రూం,కలర్లకు 1 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. ప్రతి గోడ ఇంటి నిర్మాణానికి యజమానుల ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ప్రభుత్వం ఇచ్చిన మంజూరు పత్రం అన్ని కాపీలు జిరాక్స్ చేసి ఏఈఓ కు పంపించాలని ఆయన అన్నారు. ఇంటి నిర్మాణాన్ని 600 గజాల కన్నా ఒక గజం ఎక్కువ ఉన్నా కూడా ఇంటి బిల్లు రాదని అన్నారు. అందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఇళ్లను నిర్మించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నితిన్ కుమార్ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుకు 10 దరఖాస్తులు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు రైతుల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 10 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్ ఐ గోపాల్ తెలిపారు. ఈనెల మూడవ తేదీ నుండి మండలంలోని వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఈ క్రమంలోనే చంద్రఘడ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 10 దరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కార్యాలయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని బీసీ కాలనిలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నేడు దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో కూర్చుని దంపతులు ముందుగా వారి పేర్లు ఇవ్వాలని నిర్వాహకులు కోరారు. ఉదయం నుండి స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం అర్చకుల చేత నిర్వహించబడుతుందన్నారు. భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# గంగ్యడా, మాదారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు..!!

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి మండల తాసిల్దార్ బుచ్చయ్య అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 జనం రిపోర్టర్ ) : నవాబుపేట్ మండల పరిధిలోని గంగ్యడా, మాదారంగ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం గంగ్యడా, మాదారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గంగ్యడా గ్రామంలో మండల తాసిల్దార్ బుచ్చయ్య,



మాదారంగ్రామంలోడిప్యూటీ తాసిల్దార్ శ్రీలత రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును తాసిల్దార్ బుచ్చయ్య, శ్రీలత పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో రైతులకు సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. గంగ్యడా 12 దరఖాస్తులు మాదారం25 మొత్తం 37రైతులు అధికారులకు దరఖాస్తులను అందజేశారు వెంటనే అధికారులుపరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సమయపాలన పాటిస్తూ, అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు.భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని ఈ సందర్భంగా అధికారులురైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ, రాజు, రజిత, మండలరెవెన్యూ సిబ్బంది, పరమేష్, ఆసిఫ్, మహ్మద్ అలీ, సరోజ, మౌనికరైతులు రెవెన్యూ సదస్ససిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మి, వంశి కృష్ణ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ మండలఆ ధ్యక్షులు రామంచ దయాకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామంచ దయాకర్ జన్మదినం సందర్భంగా వారినివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



తెలియజేశారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,బ్లాక్ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రసాద్,పోలేపాక అశోక్, ఐలయ్య,సంతోష్,చిర్ర రాము, తదితరులు పాల్గొన్నారు

# శ్రద్ధాంజలి రూపమైన అన్నదాన సేవా కార్యక్రమం

## కీర్తిశేషులు శ్రీ కంఠంశెట్టి నాగేశ్వరరావు గారి జ్ఞాపకార్థం



పొదిలి జనం రిపోర్టర్ ) : సేవే శ్రేష్ఠమైన పూజ అని నమ్మిన వారిని స్మరించుకోవడం అంటే, వారి ఆత్మకు శాంతిని అందించడమే కాదు వారి ఆత్మీయ విలువల్ని కొనసాగించడమూ కావచ్చు. బెంగళూరుకు చెందిన హెూప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ కె.వి. గణేష్ గారు, తమ తండ్రి గారైన కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ కంఠంశెట్టి నాగేశ్వరరావు గారి వర్ధంతి సందర్భంగా, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడూ ఎంతో మానవీయతతో కూడిన అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న అనేక నిరుపేదలకు, దివ్యాంగులకు, యాచకులకు అతి శ్రద్ధతో, ప్రేమతో ఆహారం అందజేయడం జరిగింది. ఒక్కొక్కరి ముఖంలోకి ఆనందం విరజిమ్మడాన్ని చూసి, ఈ కార్యక్రమం ఎంత విశిష్టమైనదో ప్రతి ఒక్కరికీ అర్థమైంది. ఇది కేవలం భోజనం పంచే కార్యక్రమం మాత్రమే కాదు, ఒక గొప్ప తండ్రి గారి జ్ఞాపకాలను, ఆయన మానవీయ విలువలను, జీవన మార్గాన్ని కొనసాగించే ప్రయత్నం. శ్రీ గణేష్ గారి కుటుంబం ఈ విధంగా ప్రతి సంవత్సరం సేవా కార్యంలో భాగమవుతూ, అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలుపుతాయి. బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి వారికి ఆహారం అందించడంలో చూపిన త్యాగభావన, అంకితభావం ప్రశంసనీయం. స్వర్గీయ నాగేశ్వరరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాము. "మరణించె వారు శరీరంగా మాత్రమే.. వారి ఆత్మీయ సేవా స్ఫూర్తి ఎన్నటికీ మరిచిపోలేము."

# మద్యం అక్రమ విక్రయాలు

## నాటు సారా నిర్మూలనపై నవోదయం 2.0 అవగాహన



బాపట్ల జిల్లా:- జనం రిపోర్టర్ ) : మద్యం అక్రమ విక్రయాలు, నాటు సారా నిర్మూలించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. నాటు సారా నిర్మూలనపై నవోదయం 2.0 అవగాహన కార్యక్రమాలపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నాటు సారా తయారీని అధికారులు పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మద్యం అక్రమ విక్రయాలు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. గోవా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న మద్యంను అరికట్టాలని సూచించారు. చాక్లెట్లు, ద్రవపదార్థాల రూపంలో గంజాయి విక్రయాలు జరిగితే సహించేది లేదన్నారు. చీరాల మండలంలో తొమ్మిది గ్రామాలు, నగరం మండలంలో ఐదు గ్రామాలు, బాపట్ల మండలంలో రెండు గ్రామాలు, రేపల్లె మండలాలలో ఒక గ్రామంలో నాటు సారా ఉత్పత్తులు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. 17 గ్రామాలలో 65 కుటుంబాలు రహస్యంగా నాటు సారా ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటికే గడిచిన నాలుగు నెలలలో 43 కేసులు నమోదయాయని, 29 మందిని అరెస్టు



చేశామన్నారు. ఆ కుటుంబాల వారిని వృత్తి నుంచి మాన్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆ కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాల వారికి పునరావాసం కల్పించి, డి అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్యం అందించాలన్నారు. ప్రజలలోనూ చైతన్యం తీసుకురావాలన్నారు. నాటు సారా ఉత్పత్తులను బాపట్లలో పూర్తిగా అరికట్టడానికి మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమించామన్నారు. ఈ కమిటీలు అత్యంత చురుగ్గా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. మహిళా పోలీసులు, సచివాలయాల సిబ్బందిని కమిటీలలో చేర్చాలన్నారు. కళాజాతా బృందాలతో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు ప్రజలలో నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయని సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ హేమంత్ నాగరాజు, ప్రొహిబిషన్ పర్యవేక్షణ అధికారి బి వెంకటేశ్వరరావు, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న

## తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని

## నవాబుపేట్ మండలతాసిల్దార్ బుచ్చయ్య తెలిపారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్ ) : నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలుప్రభుత్వం మూడు నెలల బియ్యాన్ని ఒకే నెలలో పంపిణీ చేయడంతో కొన్ని రేషన్ షాపుల్లో ప్లేస్ సరిపోక డీలర్లు ప్రత్యామ్నాన్ని వెన్నుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రతి రేషన్ కార్డుదారుడు కూడా గమనించి రేషన్ కార్డు మీద రావాల్సిన బియ్యాన్ని తీసుకువెళ్లాలని మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు తహసిల్దార్ బుచ్చయ్య తెలియజేశారు. బుధవారం చిట్టిగిద్ద గ్రామంలో గల రేషన్ దుకాణాన్ని తహసిల్దార్ జెవాళ బుచ్చయ్య తనిఖీ చేశారు. అక్కడ బియ్యం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి మూడు నెలలకు కలిపి ఒకేసారి ఇస్తున్న సందర్భాన్ని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# : మినీ సమావేశ మందిరంలో

## ఆశ క్రియాశీల సభ్యులకు సమీక్షా సమవేశం....

## వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జి. అన్నా ప్రసన్న కుమారి....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 10.మంగళవారం సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయములోని మినీ సమావేశ మందిరము నందు ఆశ క్రియాశీల సభ్యులకు సమీక్షా సమావేశమును జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ నోడల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ స్త్రీని ట్రాక్ చేయాలని, ఎర్లీ రిజిస్ట్రేషన్ అనగా 12 వారాల లోపే నమోదు చేయాలని అన్నారు. తద్వారా గర్భిణీలకు సరియైన వైద్య పరీక్షలు అందించవచ్చు అని అన్నారు. అలాగే హై రిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందేలా చూడాలి అని, వద్దుఅనుకున్న గర్భధారణ అయినచో లేదా గర్భ నిరోధక సాధనములు విఫలం అయి గర్భాధారణ అయిన వారు 12 వారాల లోపు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితముగా ఎం.టి.పీ. అంటే గర్భస్రావం చేయించుకోవచ్చు అని అన్నారు. పిల్లలకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని, గర్భిణీ స్త్రీలకు ఒకటి, రెండవ చెకప్ స్థానిక ఆరోగ్య కేంద్రంలో మూడవ, నాలుగవ చెకప్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం , ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు సుల్తానాబాద్, మంథని యందు జరిగేలా చేయాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని, కొందరు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పొందుటకు అయిష్టతకు కారణాలు తెలుసుకోవాలి అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల కోసం ఓ.ఆర్.యస్., జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటి ప్రతి నెల మొదటి వారంలో అన్ని గ్రామ పంచాయితీలలో జరుపాలని అన్నారు. ఈ కమిటిలో చైర్మన్ గా సర్పంచ్, సభ్యులుగా %-% మహిళ వార్డు మెంబర్ లు, ఇద్దరు గర్భిణి స్త్రీలు, ఇద్దరు బాలింతలు, 5 సంవత్సరంలోపు పిల్లలు కలిగిన తల్లులు, టి.బి. కేసులు, లెప్రసి కేసులు, దివ్యాంగులు, యూత్, అంగన్ వాడీ టీచర్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు, ఆరోగ్య మహిళ కార్యకర్త, ఆశ లు ఉంటారు. ఈ సమావేశంలో 7వ నెల నిండిన గర్భిణి స్త్రీలకు బర్త్ ప్లానింగ్ జరపించాలి. అనగా ప్రసవానికి ఎప్పుడు, ఎక్కడికి వెళ్ళాలి, ఎవరిని తోడు తీసుకెళ్ళాలి. ఏయే వస్తువులు తీసుకెళ్ళాలి. ఆ సమయమునకు ఏ వాహనమును ప్రయాణానికి ఏర్పాటు చేసుకోవాలి. అనేది నిర్ణయించాలి అని అన్నారు. ఈ సమావేశంలో కుటుంబ నియంత్రణకు, వ్యాధి నిరోధక టీకాలు తీసుకొనుటకు, ఇతర ఆరోగ్య సేవలు పొందుటకు నిరాకరించిన వ్యక్తులను కమిటి సభ్యులు ఆయా సేవలు తీసుకొనుటకు ప్రోత్సహించాలి అని అన్నారు. ఇట్టి వివరాలతో ఆశ నోడల్ సూపర్ వైజర్స్ సమీక్ష సమావేశమునకు 2 వ మంగళ వారం నాడు రావాలని ఆదేశించారు.

# ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు.



ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూన్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ కాలేజ్ అభివృద్ధిపై ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...





రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 10. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరా రాజనర్సింహ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగుండంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) అభివృద్ధికి అవసరమైన పలు మౌలిక సదుపాయాల నిర్మాణానికి సంబంధించి మంత్రి కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ముఖ్యంగా సిమ్స్ వద్ద ఉన్న రాజీవ్ రహదారి పై పాదచారుల రక్షణార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహచరుల (అటెండెంట్స్) కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్, రెస్ట్ రూమ్స్, మార్చురీ నిర్మాణానికి సంబంధించిన సదుపాయాల ఏర్పాటును కోరారు. రామగుండం ప్రాంతానికి మెడికల్ సేవల విస్తరణ, రోగుల సౌలభ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే మంత్రి కి వివరించారు. మంత్రి దామోదరా రాజనర్సింహ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి, సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకోవడానికి హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి పోలవరం పరిహారం ఇంకెన్నిరోజులు: సి పి ఐ




వేలేరుపాడు:(జనం రిపోర్టర్) :వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు వేలేరు పాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మడివి కామయ్య మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులు, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పేదల సమస్యలు, సన్న చిన్నకారు రైతులు, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయన్నారు. దీంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతంలో గోదావరి వరదల వలన వందల కుటుంబాలు ప్రతి ఏడాది తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవటంతో పాటు పునరావాసం లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి శాశ్వత పరిష్కారం చూపించడంలో పూర్తిగా విఫలమైందన్నారు..దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేసారు,భవిష్యత్తులో మరిన్ని ఆందోళనకు కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు, నిర్వాసితులకు, పేద ప్రజలకు న్యాయం చేయటంతో పాటు వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని, ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య సిపిఐ మండల కార్యదర్శి బాడిశ,రాము,పిట్టా వీరయ్య ,బంధం,అర్జున్ తాటి దుర్గారావు,బంధం, నాగేశ్వరావు ఎర్రా,మధు కురిమెళ్ల,వెంకటేశ్వర్లు,సోడే, ప్రసాద్,కంగాల,గంగరాజు,తెల్లం, మహేష్,సోడే సత్తిబాబు కరక,ముత్యాలు బుడిపిటి,జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం నీలం కోసం

**ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులుచిట్కుల్ క్యాంపు కార్యాలయంలో నీలం తో తెలంగాణ ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ పరిచయ సమావేశంసోషల్ మీడియా వారియర్స్ కు తన సంపూర్ణ సహకారం ఉంటుంది అని తెలిపిన నీలం మధు.**



(జనం రిపోర్టర్) : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు,



కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, రంగారెడ్ డి-శ్రీధర్ వర్మ, భూపాలపల్లి-జోడు ప్రదీప్,మెదక్ - శేఖర్,మహబూబునగర్ - మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన సిపిఐ నిరంతర పోరాటం పేదలకు అండ పోరాడేదే ఎర్రజెండా



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :పేద ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మహాజన హమాలీ సంఘం ఆఫీసులో మండల రెండవ మహాసభ గాంధీ అధ్యక్షతన జరిగింది. సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పోరాటాలు లేకుండా పేదల కష్టాలు తీరవన్నారు. కమ్యూనిస్టు పార్టీగా భారతదేశ స్వతంత్రం కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, కార్మికుల కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది భారత కమ్యూనిస్టు పార్టీ ఈ పార్టీకి దేశంలో వందేళ్ళ పోరాట చరిత్ర ఉందన్నారు నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిందని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతు గిట్టుబాటు ధర, కూలి రేట్ల పెంపు కోసం, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పని తదితర సమస్యలపై ప్రజలను ఏకం చేసి కమ్యూనిస్టులు పోరాడితేనే పాలక ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు.పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, రైతు చట్టాలను ఈ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి కార్మికులను కర్షకులను బానిసలుగా చేసే పద్ధతులను అవలంబిస్తున్నాయని కార్మిక, రైతు చట్టాల పరిరక్షణకై పోరాటాలు చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు గాంధీ, పెద్ద మన్యం నాయకులు శాంతమూర్తి,వంశీ,రిక్షా రాముడు, పెద్దమగులయ్య, కురుమయ్య, సహదేవుడు, చంద్రయ్య,చిన్న మొగులయ్య, డి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి.



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి చేవెళ్ల (జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం విద్యార్థులను విద్య రంగానికి దూరం చేయడంలో భాగమే గత కేసీఆర్ పాలనలో ఉన్న దౌర్భాగ్యమైన పరిపాలననే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము అనుసరిస్తున్నది. అని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, వివిధ వర్గాల పేద ప్రజల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా ( పిడిఎస్ యు) డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం.1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం. 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం. ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి.అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి చెయ్యలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని రక్షణ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం
## మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి..

**సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటాంస్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత నీలం మధు ముదిరాజ్రాహుల్ గాంధీ, రేవంత్,పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం**



జగన్ (జనం రిపోర్టర్) :కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ గార్ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్



నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు.బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

# వట్టిచెరుకూరులో జోరుగా మట్టి తవ్వకాలు ..





వట్టిచెరుకూరు జూన్ 10 .జనం రిపోర్టర్: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండల కేంద్రంలో అనుమతులు లేని మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం వట్టిచెరుకూరు గ్రామ ఊర చెరువులో రెండు ప్రొక్లైనర్లతో తహసిల్దార్ ఎన్ ఓ సి అనుమతులు లేకుండా వందల ట్రక్కుల మట్టిని తవ్వేస్తున్నారు. మట్టిని తవ్వి మండలంలోని వివిధ గ్రామాలకు తరలిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూమిలో మట్టిని తవ్వాలంటే అన్ని అనుమతులు తీసుకోవాలి. కానీ వట్టిచెరుకూరు గ్రామంలో పెద్దల అండదండలతో వందల ట్రక్కులు దగ్గరుండి మట్టి నీ తరలిస్తున్నారు.గ్రామస్తులు పెద్దలను వారించిన అంతా మా ఇష్టం అన్న చందనంగా ఉంది. మట్టిని తవ్వి తరలించటం పై మంగళవారం మండల రెవెన్యూ అధికారిని జనం రిపోర్టర్ చరవాణి ద్వారా సంప్రదించగా సెలవుల్లో ఉన్నట్లు తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది తమకు సమాచారం తెలియదని తెలిపారు . ఎవరికివారు గుట్టుచప్పుడు కాకుండా ఉండటం “ షరా మామూలే” అన్న చందనంగా మారింది.స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రజా సొమ్మును తవ్వి తరలించటం చట్టరీత్యా నేరం. జిల్లా ఉన్నత అధికారులు అక్రమ మైనింగ్ పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కొమ్మినేని వ్యాఖ్యలు అత్యంత బాధాకరం:- కందుల వేణు వర్ధన్



పొన్నూరు జూన్ 10. జనం రిపోర్టర్:అమరావతి మహిళలను కించపరుస్తూ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని దారుణమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ సాక్షి టీవీలో చర్చ సందర్భంగా అమరావతి పై అసభ్యంగా కొమ్మినేని శ్రీనివాసరావు అమరావతి మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే అమరావతి రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి సభ్యసమాజం సహించలేనివని ఆవేదన వ్యక్తం చేశారు నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తు చేశారు ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమన్నారు రాజధాని తమ విలువైన భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలను మహిళలను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని సాక్షి డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యాలను వంతపాడిన కొమ్మినేని శ్రీనివాసరావు ఖచ్చితంగా శిక్షార్హుడేనని వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సాక్షి ఛానల్ సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఈ ఘటనలో బాధ్యులైన ప్రతి ఒక్కరూ పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కందుల వేణు వర్ధన్ డిమాండ్ చేశారు

# ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ షాబాద్(జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి



ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

# కడపలో కట్టెంపూడి గ్రామం కార్మికుడు మృతి.



పొన్నూరు జూన్ 10. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు శ్రీనివాస్(39)కడపలో పనులు నిమిత్తం వెళ్లి మంగళవారం భవనంపై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ కు భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి చెందిన వార్త గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జగనన్నతో ప్రవాసాంధ్రులు పరిచయం చేసిన ఎన్ఆర్ఐ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి



బుక్కరాయసముద్రం (జనం రిపోర్టర్) : మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వివిధ దేశాల నుంచి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవాస భారతీయుల నేతలను తాడేపల్లి లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పరిచయం చేశారు.వివిధ దేశాల నుంచి వచ్చిన వైస్సార్సీపీ ప్రవాస భారతీయుల నేతల అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డి తెలుసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ప్రవాసాంధ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్నను చేసుకోవాలన్న సంకల్పంతో పార్టీని ప్రపంచవ్యాప్తంగా మరింత బలపరుస్తామని ప్రవాసాంధ్రులు తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి జగనన్నను తమకు పరిచయం చేసినందుకు ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి వైయస్సార్సీపి ప్రవాసాంధ్ర నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇలియాస్ %-% గల్ఫ్ కన్వీనర్,మర్రి కల్యాణ్ %-% కో-కన్వీనర్, కువైట్,జాఫర్ హుస్సేన్ %-% కో-కన్వీనర్, ఖతార్, వీపీ రామచంద్రా రెడ్డి %-% అడ్వైజర్, కువైట్, గజ్జల నర్సారెడ్డి %-% అడ్వైజర్, కువైట్, షేక్ సబ్దర్ %-% ఎగ్జిక్యూటివ్ మెంబర్, కువైట్, షేక్ ఇలాహీ %-% కమిటీ మెంబర్, సౌదీ అరేబియా, చంద్రలేఖ %ఽ% శ్రీనివాస రెడ్డి %-% అట్లాంటా, యూ.ఎస్.ఏ, సాయి కొప్పినేని %-% మెల్బోర్న్, ఆస్ట్రేలియా పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

బుధవారం 11 -జూన్-2025

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం...

నిరుపేదలు ఎవరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం...

గాగిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..



చిగురుమామిడి(జనం రిపోర్టర్):కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాజా మొయినుద్దీన్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పోశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలానికి 305 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,గాగిరెడ్డి పల్లి గ్రామానికి 15ఇండ్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్న అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని వీలైనంత త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని చెప్పారు.బిఆర్ఎస్ 10ఏండ్ల ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించలే తప్ప ఇలా అర్థరహిత విమర్శలు చేయడం మానుకోవాలని తిరుపతి రెడ్డి తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నరాల శ్రీమతి, సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి,మంద వెంకటవ్వ,రావుల బ్రహ్మం,మంద వెంకటయ్యలు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గోల్లేనా సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్,కాల్వల రాజేశ్వర్ రెడ్డి,బొమ్మగాని వెంకటేశం గౌడ్, బొమ్మగాని పరశురాములు గౌడ్, గట్టు ప్రశాంత్, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్,దారవేణి మొండయ్య,రావుల సువర్ణ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# స్థాయికి మించి విమర్శలు చేస్తే

## బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్...కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు.



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి లోబిఆర్ఎస్ నాయకులు వాళ్ళ స్థాయికి మించి, సోయి తప్పి విమర్శలు చేస్తే బాగుండదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు వాళ్ల చౌకబారు రాజకీయాలతో భ్రష్టు పట్టించుకుంటున్నారన్నారు. పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కృషిచేసి మండలంలో ఒంటి చేతితో పార్టీకి పునాదులు వేసి, రెండుసార్లు సర్పంచ్ గా, జడ్పిటిసిగా సింగిల్ విండో డైరెక్టర్ గా ఓటమెరుగని బడుగు బలహీన వర్గాల నాయకుడు గీకుడు రవీందర్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో నిలబడితే అణా పైసకు కూడా గొరకాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు బిఆర్ఎస్ పార్టీలో చేరి నికార్సైన తెలంగాణ వాదులను పక్కకు నెట్టి నకిలీలందరూ జత కట్టారన్నారు. డబ్బు సంపాదన లక్ష్యంగా 30 లక్షలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరి, రియల్ ఎస్టేట్ దందా నడుపుకునే నాయకుడు ఒకరైతే, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వారు ఇంకొకరు. పార్టీ నుంచి అనేక రకాలుగా లబ్ది పొంది జనరల్ సీట్లో కూడా ఎంపీటీసీ టికెట్ పొంది పార్టీ పైసలు తీసుకొని, ఎదుటి పార్టీకి అమ్ముడు పోయి డిపాజిట్ కోల్పోయిన నీచ సంస్కృతి మామిడి అంజయ్యాదన్నారు. పార్టీ అధ్యక్ష పదవిని తాకట్టు పెట్టి పబ్బం గడుపుకునే నాయకుడివి నీకు గీకురు రవీందర్ ను విమర్శించే స్థాయి లేదన్నారు.. ఇంకో నాయకుడు 2014 ఎన్నికలలో ఎంపీటీసీగా గెలిచి సిపిఐ పార్టీ క్యాంపులో ఉండి వ్యతిరేక పార్టీ నుంచి 75వేలు తీసుకుని డ్రామాలాడిన నాయకుడు కూడా నీతి వాక్యాలు మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఉద్యమకారులను పక్కకు పెట్టి నియంత పోకడలతో, నియంతృత్వ దొరణులతో అధికారం చలాయిస్తూ మండలాన్ని అధో గతి పట్టించార అన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో టిఆర్ఎస్ బలం నిరూపితమైందన్నారు. చౌకబార్ విమర్శలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే రాబోయే ఎన్నికల్లో ఒక సీటు కూడా గెలవ రన్నారు. పార్టీ ఉనికి కోసం నాయకుల మెప్పుకోసం చేసే దిగజారుడు రాజకీయాలను మండల ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తమ గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బెజ్జంకి అంజయ్య, దొబ్బల బాబు, జిల్లల భగవాన్ ప్రసాద్, కవ్వంపల్లి సంజీవ్, జిల్లల రమేష్, పెసరి శ్రీనివాస, శిరవేణి సంపత్, చిట్టెల కృష్ణ మేకల పరశురాములు, బెజ్జంకి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి వితరణ



నందలూరు,(జనం రిపోర్టర్) :మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లెలో వెలిసిన శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ అభివృద్ధికి అరవపల్లి చెందిన తుమ్మల శేషయ్య, తుమ్మల కమలమ్మ, తుమ్మల వెంకటమణి,మాజీ జిల్లా పరిషత్ సభ్యురాలు లక్ష్మీదేవి, శ్రీధర్ కుమార్ గౌడ్, భావన మండల వైస్ ఎం పి పి దంపతులు, ధ్యాన్‌చంద్ సాకేత్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీ కోదండ రామాలయనికి శాశ్వత చందా 52,120 రూపాయలను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు గంప సుధాకర్, నడివీధి సుధాకర్ , సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.98 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం



శేషసాయి నగర్ కాలనీ ,(జనం రిపోర్టర్) : మల్లిఖార్జున నగర్ కాలనీలకు వరద ముంపు, ప్రమాదాల నుంచి విముక్తి అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ కాలనీలకు ముంపు నుంచి విముక్తి లభించేలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రెండు కాలనీలకు ముంపు,



ప్రమాదాల సమస్యల పరిష్కారానికి రూ.1.98 కోట్లతో నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు.మంగళవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి ఉప్పల్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ లలో విస్తృతంగా పర్యటించారు. కాలనీలలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరలోనే శేష సాయి నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం పనులను సైతం ప్రారంభం కానున్నట్టుగా చెప్పారు.కార్యక్రమంలో ఈ ఈ హరి లాల్ గారు,డిఈ ,వెనాల్ గౌడ్ గారు,మోదుగు మోహన్ రెడ్డి గారు ,నర్సయ్య గారు,శ్రీనివాస్ రెడ్డి గారు,సత్తి రెడ్డి,గజ్జల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,శివ శంకర్,రాకేష్ నాయక్,విప్లవ్ రెడ్డి,అచ్చన శ్రీనివాస్,పవన్ కుమార్,సందీప్ కుమార్,కె వెంకటేశ్వర్లు,బాల్ రెడ్డి,సోమ్ రెడ్డి,జగన్ రెడ్డి,జాల శ్రీనివాస్,సంపత్ రావు,బాసి రెడ్డి రంగారెడ్డి నాగేష్ గాలయ్య ఓబుల్ రెడ్డి కొండల్ రెడ్డి సంతోష్ నారాయణ రెడ్డి బ్రహ్మానందం అశోక్ గోపి నాయక్ శ్రీనివాస్ దీపక్తదితరులు పాల్గొన్నారు

# ఒక్కటంటే ఒక్కటి ట్రాక్టర్ పట్టుకున్నారు..

## తతిమా ట్రాక్టర్లు ,జెసిబి సంగతేమిటి?..

## రెవిన్యూ అధికారుల కనుసన్నల్లో మట్టి తవ్వకాలు..



పొన్నూరు జూన్ 10. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పెద్దపాలెం గ్రామ%శీ% కేంద్రంగా అక్రమ మట్టి మాఫియా కొనసాగుతుంది. గత వారం నుంచి గ్రామ శివారులో కాలువ గట్లు , దిబ్బలను తొలగించి పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పొన్నూరు మండలంలో వివిధ గ్రామాలకు తరలించి మట్టి మాఫియా డబ్బులు సంపాదిస్తున్నారు. పొన్నూరు తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ దగ్గర ఎటువంటి ఎన్ఓసి సర్టిఫికెట్లు లేకుండా ఇష్టం వచ్చినట్టుగా మట్టిని తరలిస్తున్నారు. మట్టిని తరలిస్తున్నారని గ్రామ రైతులతోపాటు ప్రజలు స్థానిక వీఆర్ఏ, వీఆర్వో, తహసిల్దారుకు సమాచారం అందించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రైతులు తమ పంట కాలువ గట్లు ధ్వంసం అయి రాబోయే ఖరీఫ్ సీజన్లో పంటలు ముంపుకు గురవుతాయని వాపోతున్నాయి. సంబంధిత గ్రామ విఆర్ఓ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుంటామని మాటలు దాట వేస్తున్నాడని రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా రోజుల తరబడి కొనసాగుతూ లక్షలాది రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కూటమి ప్రభుత్వ పరువు మంట కలిసి పోతుందని కొందరి కూటమి శ్రేణులు చెప్పకనే చెబుతున్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామాల రైతులు కోరుతున్నారు.

# పులుమామిడి బిఆర్ఎస్ పార్టీగ్రామ

## కమిటీ అధ్యక్షులు సులి గే రాఘవేందర్ ఘనంగాజన్మదిన వేడుకలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి బి ఆర్ఎస్ పార్టీగ్రామ కమిటీ అధ్యక్షులు అయినటువంటిసులిగే రాఘవేందర్కు గ్రామ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూల బుక్కీలు, శాలువలతో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్, అఫ్రోజకన్, ఫిర్దోస్ ఖాన్, కావలి రాజు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి వితరణ



నందలూరు, జూన్ 10, జనం రిపోర్టర్ :మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లెలో వెలిసిన శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ అభివృద్ధికి పునగాని సుబ్బనరసయ్య జ్ఞాపకర్థం వారి కుమారులు పునగాని అంజన్ కుమార్ యాదవ్, పునగాని గుణ యాదవ్ లు 20,116/ - రూపాయలను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, గంప సుధాకర్, నడివీధి సుధాకర్, మహేష్ , ఆకుల చలపతి , గురువుగారి వాసు, ఆలయ ప్రధాన అర్చకులు సరస రవికుమార్ శర్మ గారు, పునగాని గుణ యాదవ్ ను సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భూభారత్ చట్టం రెవిన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ

## కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

):భద్రాచలం నియోజకవర్గంభద్రాచలం మండలం, భద్రాచలం లో రైతు వేదిక వద్ద భూభారతి చట్టం - 2025 రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...మండల అధికారులు మరియు మండల నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన చేస్తూ దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# హాస్పిటల్ శానిటేషన్

## కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## సిఐటియు డిమాండ్

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ పెండిగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపర్ నెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, మరియుకాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉబ్బా రమా, ప్రమీల, రమణ, రమేష్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పూల మొక్కలతో జన నేతకు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికార ప్రతినిధి

): మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు అలుగునూర్ చౌరస్తా వద్ద ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను గజమాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ పూల మొక్కతో కవ్వంపల్లి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం.

## కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్..

:పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో కలిసి కొత్తూరు చెరువు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి కి కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాదం ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక కాలువకు పడిన గండ్లుకు శాశ్వత మరమ్మత్తులు చేయుటకు, కడమ్మ కాలవ పూడిక, జంగిల్ తీయుటకు, మంగళ వారి కురివిడి రిపేర్ చేయుటకు, జోడిమళ్ళ కురువిడి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుటకు, కర్రీ పంపు బోధికి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుటకు, కడమ్మ కాలవ నుండి కృష్ణారావుపేట పుంత రోడ్డుకు లింకు కలుపుటకు, కృష్ణారావుపేట బాడవ రోడ్డు నుండి గాడాల చెరువుకు రోడ్డు పొడగించుటకు, కామాయమ్మ చెరువు తూము మరమ్మతులు చేయుటకు, కొత్తూరు చెరువు పూడికతీయుట, జంగిల్ క్లియరెన్స్, గట్టుపై గ్రావెల్ వేయుటకు నిధులు మంజూరు చేసి కొత్తూరు చెరువు అభివృద్ధికి సహకరించాలని నీటిపారుదల శాఖ మంత్రి కి పైన తెలిపిన సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని పాదం ప్రసాద్ తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీనివాసరావు,గోపి తదితరులు ఉన్నారు.

# బీఎస్పీలో 26 కుటుంబాలు చేరిక

## రానున్న ఎన్నికల్లో నీలీ జెండాను ఎగరేస్తాం బహుజన రాజ్యాన్ని సాధిస్తాం...

### బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కమిటీ

)చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా చరణ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి 26 కుటుంబాలు బిఎస్పి పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్ మరియు చర్ల మండల పార్టీ ఇన్చార్జి చల్లగుండ్ల సతీష్ చౌదరీ ల సమక్షంలో చేరడం జరిగింది ముందుగా మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు అనంతరం సామల ప్రవీణ్ చల్లగుండ్ల సతీష్ చౌదరిలు మాట్లాడుతూ పార్టీలో చేరడానికి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ కండువా కప్పి ఈ 26 కుటుంబాలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన సమాజ్ పార్టీలో వీరు చేరడం వీరి చైతన్యానికి నిదర్శనం అని అన్నారూ ఈ ప్రాంతంలో బహుజన ఉద్యమం బలపడుతుందని అందుకు ఈ చేరికలే నిదర్శనం అని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనారిటీల ఐక్యత రోజురోజుకు పెరుగుతుందని చర్ల మండల నాయకత్వం అందుకోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు రానున్న ఎన్నికల్లో చర్ల గడ్డపై నీలి జెండా కచ్చితంగా ఎగురుతుందని త్వరలోనే ఈ ప్రాంతంలో బహుజనులు రాజ్యాధికారం తప్పకుండా సాధిస్తారని అన్నారు చేరికలు చేయడంలో మండల కమిటీ చేసిన కృషి అద్భుతం అని తెలిపారు పార్టీ సిద్ధాంతాన్ని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చిన ఈ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల కోశాధికారి పంబి కుమారీ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ పార్టీ ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ పార్టీ కుదునూరు సెక్టార్ ప్రెసిడెంట్ పరిస్థితి త్రిమూర్తులు మరియు చేరికలు అయిన వారు తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**జూన్ -17 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలిజూన్ - 20న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లా లోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లా కు చెందిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 20న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు!

నట సింహం, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సత్తుపల్లి రింగ్ సెంటర్లో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమానులు భారీ కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ, వివిధ గ్రామాల అభిమానులు పాల్గొని సంబరాలు నిర్వహించారు.

# గత ఆరు సంవత్సరాల నుండి వంతెన నిర్మాణ పనులు.

: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రథినిది.కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలానికి కూతవేట దూరంలో ఉన్న బాబాసాగర్ గ్రామ సమీపంలో గల వాగుపై నుండి రాకపోకలకై వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. కానీ గత ఆరు సంవత్సరాల నుండి వంతెన నిర్మాణంలోని ఉండి పోయింది. ఆ యొక్క వంతెనకు 10 పిల్లర్ల సామర్థ్యంతో నిర్మించి, రెండు పిల్లర్లకు మాత్రమే కాంట్రాక్టర్లు స్లాబ్ పనులను చేసి, తదనంతరం పనులను మర్చిపోయారు. బాబా సాగర్ మరియు నాయకపు గూడా గ్రామాలలో దాదాపుగా ఐదు నుండి ఆరు వేల కుటుంబాలు నివసిస్తుంటాయి. ఈ వాగుపై నుండి నిత్యం దాదాపుగా మూడు నుండి నాలుగు వేల జనాభా మరియు రైతులు రాకపోకలు చేస్తుంటారు. వర్షాకాలం వచ్చిందంటే వాగు ఉప్పొంగితే దాదాపుగా వారం నుండి పది రోజులపాటు వాగు దాటేందుకు వీలుండదు. అలాంటప్పుడు గర్భిణీ స్త్రీలు, రోగులు, పాఠశాలకు వెళ్లే పిల్లలు ఎటు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. అట్లాగే వ్యవసాయా పనులకు వెళ్లే రైతులు తమ పొలాల్లోనే నివసించాల్సిన పరిస్థితులు కూడా లేకపోలేవు.

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు..

### బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు!



హైదరాబాద్, : ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రావు మామూలోడు కాదని, భార్యాభర్తల సంభాషణలను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్ అని పేర్కొన్నారు. తమ లాంటి అనేక మంది కార్యకర్తల ఉసురు ప్రభాకర్ పోసుకున్నాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని.. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారన్నారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ఏ1గా ఉన్న విషయం తెలిసిందే. 'ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పైనే కాదు.. నాతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ఆయన. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమయ్యాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు. భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని ఆయన కల్పించారు' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎవరి ఆదేశం మేరకు ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు?, ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు, ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అనే విషయాలు తెలియాలి. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదు?. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలి. ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు నేడు హాజరయ్యారు. సుమారు 14 నెలల తర్వాత అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన ఏ1గా ఉన్నారు.

## ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ..

### ఆగస్ట్ 15న ఉచిత బస్!



అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తామని తెలిపారు.ఆగస్ట్ 15న ఉచిత బస్ పథకం మహిళలకు అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు అందరూ మనసుపెట్టి పనిచేయాలని, పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం అని సీఎం తెలిపారు. 175 నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ%ౌ% 'ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యం. అలానే రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం. డీప్ టెక్‌తో టెక్నాలజీ బాగా పెరిగింది. వాట్సాప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి. 2 నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సాప్లో ఉంటాయి. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్ టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి. ఆదాయం పెరగాలి.. అందరూ ఆరోగ్యం, ఆనందంగాఉండాలి. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారు అయింది. 26 జిల్లాల్లో రోడ్ మాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది' అని చెప్పారు. 'కొన్ని నియోజక వర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుంది. కొన్ని నియోజక వర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయి. కొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ.. ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలి. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. హాస్పిటల్, టూరిజం.. ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తున్నాం. ఆగస్ట్ 15న ఉచిత బస్ మహిళలకు అందుబాటులోకి వస్తుంది. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం. పి4పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గివ్ బాక్ కల్చర్ పెరగాలి. మనం ప్రజలపై ఇన్వెస్ట్ చెయ్యాలని కోరుతున్నాం. ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం. సహజ వనరులు, రోడ్లు, పర్యావరణం, పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటిపై ఫోకస్ పెట్టాలి' అని సీఎం చెప్పుకొచ్చారు.

## ఎన్నికల డేటాను ఎప్పుడు వెల్లడిస్తారో చెప్పగలరా ?



న్యూఢిల్లీ : హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో చెప్పగలరా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్రలకు సంబంధించిన ఓటర్ల జాబితా డేటాను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం " గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసిని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా మరియు మహారాష్ట్రల ఓటర్ల జాబితాను వెల్లడిస్తామన్న ఇసి ప్రకటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకు లేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరలేదని పేర్కొన్నాయి. ఆయన అధికారికంగా లేఖ రాసినపుడే ఇసి స్పందిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి.

## మీడియా ప్రచారం వల్లే 11ఏళ్లు అధికారంలో మోడీ

మైసూరు : మీడియా ప్రచారం కారణంగానే మోడీ ప్రభుత్వం 11ఏళ్లు అధికారంలో ఉండగలిగిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వ 11వ వార్షికోత్సవంపై సోమవారం మైసూరులో సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ తన ఇమేజ్ కోసం నిరంతరం మీడియా ప్రచారంపై ఆధారపడుతుంటారని, మీడియా కారణంగానే ఆయన 11ఏళ్లు అధికారంలో ఉండగలిగారని అన్నారు. లేదంటే ఆయన ప్రభుత్వానికి జీరో మార్క్స్ అని అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కేంద్ర పన్ను వికేంద్రీకరణలో రాష్ట్రాలకు 50శాతం వాటా ఉండాలని అన్నారు. కానీ ఆయన ప్రధాని పదవి చేపట్టిన తర్వాత ఏమి చేశారని సిద్ధరామయ్య ప్రశ్నించారు. కేంద్రం కర్ణాటకకు అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!



వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమని స్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు.. కేవలం వరిపైన ఆధారపడకుండా పళ్ల తోటల పెంపకం పాడి పశువుల పెంపకం పైన శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలంటే బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు మారాలి. చిన్న చిన్న సహాయాలు చేస్తే రైతాంగం మరింత కష్టపడి దేశంలో పురోభివృద్ధికి భాగ స్వామ్యం కాగలదు.

### తెలుగు రాష్ట్రాల్లో ధాన్యరాశులు..

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి.. ఈ రెండు రాష్ట్రాల్లో ముందు నుంచి పంటల దిగుబడి పెరుగుతూనే వస్తుంది. అయితే రైతులు చెమటోడ్చి పంటలు పండించినా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి నేటి ధాన్యరాశులే నిద ర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంత ధాన్యం దిగుబడి అయిందో గమనించాలి. ఓవైపు జోరుగా కొనుగోలు సాగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతుల ఆందోళనలు పెరిగాయి. ఉచిత విద్యుత్‌కి తోడుగా అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి.

### దిగుబడిలో నంబర్ వన్ రాష్ట్రం!

కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు ప్రకటిస్తున్నారు. ధాన్యం దిగుబడిలో ఇప్పటికే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని చెబుతున్నారు. దిగుబడి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని భారత ఆహార సంస్థ గతంలో ప్రకటించింది. తెలంగాణ ధాన్యాగారంగా మారడానికి అన్నదాతలు పడ్డ కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. గ్రామాల్లోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనడం ద్వారా సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

### పంట మార్పిడి తప్పదు..

ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉంది. కృష్ణా, గోదావరి, మూసీ నది జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధా నాన్ని అమలు చేయాలని భావిస్తోంది. గిరాకీ ఉన్న పంటలు పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం నియంత్రిత వ్యవసాయ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మూస విధానం వీడి ఆదాయం పొందేలా మేథ మథనం జరిపి జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడిచేలా ప్రణాళిక రూపొందించింది.

### దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ

ఒకే రకమైన పంటల సాగుతో ధరలు తగ్గి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలు పండించ డానికి రైతులు కూడా మొగ్గు చూపుతున్నారు. అవసరం ఉన్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందుతుంది. కరోనా కష్టకాలంలో ధాన్యాగారంగా యావత్ దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వరదల కారణంగా కొండంత కష్టాలతో కుమిలిపోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతు భరోసా పెట్టుబడి సాయం, 24 గంటలపాటు కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలు పడాల్సి వస్తుంది. రైతుకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు అందించినప్పుడే పంటల దిగుబడికి మరింత సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.

# ప్లాస్టిక్ విషవలయంలో జీవకోటి



ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఇ.పి.) నేతృత్వంలో 1973 నుండి ప్రతిఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించ బడుతోంది. 2025 సంవ త్సర ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఇతివృతం (థీమ్) ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి (బీట్‌ప్లాస్టిక్ పొల్యూషన్). 2025లో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై దృష్టి పెట్టింది. ఏడాదికోసారి 150కి పైగా దేశాలు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొంటు న్నాయి. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కొరియా రిపబ్లిక్ నిర్వహిస్తున్నది.ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి ఇతివఅతం (థీమ్) ఎంచుకోవడానికి గల కారణము వాతావరణ మార్పు, ప్రకృతి, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం, వ్యర్థాలు అనే భూగ్రహ సంక్షోభాలను ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రతరము చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం పదకొండు మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపరితల నీటి వ్యవస్థల లోనికి వచ్చిచేరుతున్నాయని అని అంచనా వేయబడింది. నీటి ప్రవాహాల ద్వారా, ఇతర కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పంటపొల్లాలో వచ్చిచేరి అవి క్రమేపి మైక్రోప్లాస్టిక్స్ రూపంలోకి మారి పంటపొలాలను నిస్సత్తువగా చేయటము కాక వర్షపునీరు భూమిలోపలికి ప్రవేశించకుండా అడ్డుకోవటం వలన భూగర్భ జలాలు రీఛార్జ్ కావటం లేదు. ఈ విధంగా ప్లాస్టిక్ కాలుష్యంవలన సంవత్సరానికయ్యే సామాజిక, పర్యావరణకాలుష్య వ్యయం యుఎస్ డాలర్ 300 బిలియన్ల నుండి 600 బిలియన్ల మధ్య ఉంటుంది. గతసంవత్సరం ప్రపంచం 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేసిందని అంచనా. ప్రపంచం ఏటా 430 మిలియన్ టన్నులకు పైగా ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుంది. వీటిలో మూడింట రెండు వంతుల ప్లాస్టిక్ స్వల్ప కాలానికి పనికి వచ్చే సింగల్ యూజ్ ప్లాస్టిక్ (ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్). ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. వీటివలన ఎక్కువ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు ఏర్పడు తాయి. పర్యావరణంలోకి విడుద లైన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహార గొలుసు ద్వారా మొక్కల్లోకి, చేపల్లోకి, జంతువుల్లోకి, మనుషుల్లోకి ప్రవేశిస్తాయి. ఒక అధ్యయనంలో చిన్న ప్లాస్టిక్ కణాలు ఫైటోప్లాంక్టన్ అని పిలువబడే సూక్ష్మ సముద్ర ఆల్గే పెరుగుదలను నెమ్మదిస్తాయని తేలింది. ఇది అనేక జల ఆహార చక్రాలకు(అక్వాటిక్ ఫుడ్ వెబ్) ఆధారం.అలాగే చేపలు, ఇతర సముద్ర నీటిలోని జీవులు తరచూ పొరపాటుగా ప్లాస్టిక్ పదార్థాలను తిని చనిపోతాయి.ఈ విధంగా సముద్రంలోని జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉన్నది.ప్లాస్టిక్ తరచుగా చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతుంది. దీన్ని మైక్రోప్లాస్టిక్స్(సుమారు ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం) నానోప్లాస్టిక్స్ అని పిలుస్తారు. ఇవి మానవ శరీరంలో పేరుకుపోతాయి. కాలేయము, వృషణాల్లో, తల్లి పాలల్లో కూడా మైక్రోప్లాస్టిక్‌లు కనుగొనబడ్డాయి. సగటున ఒక లీటరు బాటిల్ వాటర్‌లో 2,40,000 మైక్రోప్లాస్టిక్‌లు ఉంటాయని ఒక అధ్యయనం ద్వారా తెలియ వచ్చింది. ప్లాస్టిక్ పదార్థాల తయారీకి వాడపడే ముడి పదార్థాలు గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే పెట్రోలియం ఉత్పన్నాలు. ప్లాస్టిక్‌తయారీకి అవసరమయ్యే ముడి పదార్థాల సంగ్రహణ నుండి ప్లాస్టిక్‌ను పారవేసే వరకు దాని జీవిత చక్రం అంతనూ వాతావరణ మార్పులకు దోహదం చేస్తుంది. 2020లో భూగ్రహం వేడెక్కడానికి కారణమైన గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల్లో మూడు శాతానికి పైగా ప్లాస్టిక్ నుండి వెలువడినవే. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ అధ్యయనం ప్రకారం, కేవలం తొమ్మిది శాతం ప్లాస్టిక్‌లు మాత్రమే వాస్తవానికి రీసైకిల్ చేయబడుతున్నాయి. 2000-19 మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి రెట్టింపైంది. 2060 నాటికి ప్లాస్టిక్ వ్యర్థాలు సంవత్సరానికి దాదాపు మూడురెట్లు పెరిగి ఒక బిలియన్ టన్నులకు చేరుకుం టాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ అంచనా వేసింది. ప్రస్తుత ధోరణులు ఇలాగే కొనసాగితే, ఇది ప్లాస్టిక్ కాలుష్యం పెరుగుదలకు దారితీస్తుంది. కొత్తగా ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాల్లో దాదాపు సగం భూమిలో పారవేయ బడతాయి, దహనం చేయబడతాయి లేదా పర్యావరణంలోకి విడుదల కాబడుతాయి. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులపై మనము ఆధారపడటాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ ఉత్పత్తులను ఎక్కువ కాలం ఉపయోగిం చుకునేలా, తక్కువ ప్రమాదకర మైనవిగా, తిరిగి ఉపయోగించు కునేలా, చివరికి రీసైకిల్ చేసేలా రూపకల్పన చేయడం చేయాలి.అలాగే సమస్యాత్మ కమైన, అనవసరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్ వినియోగం, రీసైకిల్ చేయడం, పున్ణస్థాపన, వైవిధ్యపరచడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను అవలంభించటం ద్వారాప్రపంచం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించగలము. పున:దిశానిర్దేశం, వైవిధ్యం అంటే మార్కెట్‌ను స్థిరమైన (సస్టైనబుల్ )ప్రత్యామ్నాయాల వైపు మళ్లించడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ(సర్కులర్ ఎకానమీ) అనేది ఉత్పత్తి, వినియోగం నమూనా. దీనిలో వీలైనంత కాలం తయారు అయిన వస్తువులను,ఉత్పత్తులను పంచుకోవడం, లీజుకు ఇవ్వడం, తిరిగి ఉపయోగిం చడం,మరమ్మతు చేయడం, పునరుద్ధరించడం, రీసైక్లింగ్ చేయడం వంటివి ఉంటాయి. తద్వారా వస్తువుల, ఉత్పత్తుల జీవిత చక్రం పొడిగించ బడుతుంది. ఈ విధంగా సర్కులర్ ఎకానమీ ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర రకాల వ్యర్థాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తుంది. పెట్రోలు ఉత్పన్నాలతో తయారు చేసిన ప్లాస్టిక్ బదులుగా పర్యావరణ అనుకూల బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని పెంచాలి. మొక్కజొన్న, చెరకు, సెల్యులోజ్, స్టార్చ్, ఇతర మొక్కల నుండి బ్యాక్టీరియావంటి సూక్ష్మజీవుల నుండి బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను తయారు చేస్తారు. పర్యావరణానికి, భూగ్రహానికి, ప్రజల ఆరోగ్యానికి హాని చేస్తున్న ప్లాస్టిక్ ఉత్పన్నాలను ప్రభుత్వాలు నిషేధించాలి. అదే విధంగా ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్, వాటి ఉత్పనాలను వినియోగించకూడదు, తగ్గిస్తూ ఉండాలి. ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయాలను వాడుకోవాలి. అప్పుడే భూగ్రహాన్ని పర్యావరణాన్ని ప్లాస్టిక్ కాలుష్యము నుంచి రక్షించుకోగలము.

# బస్సుల కొరత.. భక్తుల అవస్థ



### యాదగిరిగుట్టలో భక్తుల రద్దీకి అనుగుణంగా కనిపించని బస్సులు గంటల పాటు నిరీక్షించిన భక్తులు క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల వద్ద కూడా సరైన ఏర్పాట్లు లేక ఇబ్బందులు

యాదగిరిగుట్ట: వేసవి సెలవులు ముగుస్తుండటంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధికంగా వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో గంటల తరబడి భక్తుల కొండ పైన, కొండ కింద బస్టాండ్‌లలో నిరీక్షించాల్సి వస్తోంది. ఆదివారం భక్తులు ఎక్కువగా రావడంతో చాలామంది కొండ కింద వాహనాలు పార్కింగ్ చేసి ఆర్టీసీ బస్సుల్లో కొండపైకి వెళ్లాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కేవలం తొమ్మిది బస్సులే..

యాదగిరిగుట్ట పైకి, కొండ కిందకు ఆదివారం 9 బస్సులను మాత్రమే అధికారులు నడిపించారు. ఒక్కో బస్సులో 60 మంది ప్రయాణికులు ఎక్కాల్సి ఉండగా.. 100 మంది వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా మంది భక్తులు సీట్ల కోసం పోటీపడడంతో పాటు ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేయాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేకపోవడంతో అధికారుల తీరుపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. చాలామంది భక్తులు మెట్ల మార్గంలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

చిన్న పిల్లలు, తల్లుల ఇబ్బందులు..

ధర్మ దర్శనం, వీఐపీ దర్శనం క్యూలైన్లలో చిన్న పిల్లలతో వచ్చిన కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. క్యూలైన్లలో ఉక్కపోతతో పాటు క్యూకాంప్లెక్స్ నుంచి గోల్డ్ క్యూలైన్‌లోకి వచ్చే వరకు నీళ్లు లేకపోవడంతో చిన్నారులు తీవ్రంగా ఏడ్చారు. ఆలయాధికారులు రూ.150 క్యూలైన్, గోల్డ్ క్యూలైన్‌లోని భక్తులకు మాత్రమే తాగునీటిని సరఫరా చేశారు. పలువురు భక్తులు తమ పిల్లలతో నేరుగా తూర్పు రాజగోపురం ముందు ఉన్న మెయిన్ గేట్ ద్వారా ఆలయంలోకి వెళ్లేందుకు గాను ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బందిని వేడుకున్నా తాళాలు తీయలేదు. ఆలయ అధికారులు వచ్చి జోక్యం చేసుకోవడంతో తాళాలు తీసి పంపించారు. చిన్నారులతో వచ్చిన పలువురు భక్తులు తూర్పు రాజగోపురం ముందు నుంచి, వైకుంఠద్వారం వద్ద స్వామిని మొక్కి దర్శనం చేసుకోకుండానే వెనక్కి వెళ్లిపోయారు.

ప్రసాద విక్రయశాలలోనూ అవస్థలే..

ప్రసాదం కౌంటర్ శివాలయం ముందు ఉండటంతో అక్కడికి మెట్లు దిగి వెళ్లి, టిక్కెట్ కొనుగోలు చేసి తిరిగి ప్రసాద విక్రయశాలలో గంటల తరబడి ప్రసాదం కోసం వేచి చూడాల్సి వచ్చిందని భక్తులు తెలిపారు. ప్రసాద విక్రయశాల పక్కకే కౌంటర్ పెట్టి ఉంటే బాగుండేదని పలువురు భక్తులు పేర్కొన్నారు. గంటల తరబడి దర్శనం క్యూలైన్లలో నిల్చొని, ప్రసాదం కోసం కూడా వేచి ఉన్నామని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

బస్సులు సరిగ్గా లేవు

యాదగిరీశుడిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో వచ్చాను. కొండ కింద నుంచి ఆర్టీసీ బస్సులో కొండపైకి వచ్చాం. సుమారు నాలుగు గంటలు ధర్మ దర్శనం క్యూలైన్‌లో నిల్చొని స్వామిని దర్శించుకున్నాం. మధ్యాహ్నం 12గంటల తర్వాత కొండ పైన బస్టాండ్ వద్దకు వచ్చేసరికి బస్సులు లేవు. ఒకేసారి 4 బస్సులు వచ్చినప్పటికి భక్తులంతా గుంపులుగా వెళ్లి పోటీపడుతూ ఎక్కారు. సుమారు 45 నిమిషాల పాటు మరో బస్సు కోసం వేచి చూడాల్సి వచ్చింది. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలి.

ప్రసాదం కోసం వేచి చూశాం

కుటుంబ సభ్యులతో కలిసి రూ.150 టిక్కెట్ కొనుగోలు చేసి స్వామిని దర్శించుకున్నాం. అనంతరం లడ్డూ, పులిహోర ప్రసాదం కొనుగోలు కోసం వెళ్తే భారీ లైన్ ఉంది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రసాదం సెక్షన్ వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డాం. అధికారులు ప్రసాద విక్రయశాల వద్ద దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com